క్లుప్తంగా

ఆర్టీసీ బస్సురూటు పునరుద్ధరణ

అంబర్‌పేట: డివిజన్ నుంచి రాకపోకలు సాగించే సామాన్యులకు ఎట్టకేలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం పునరుద్ధరించడం హర్ష నీయమని కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం ఉప్పల్ ఆర్టీసీ డిపో అధి కారుల సహకారంతో నిలిచిపోయిన బస్సు ట్రిప్పును ప్రారంభించామన్నారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కోవిడ్‌కు ముందు పటేల్‌నగర్ నుంచి నడిచిన బస్సును నిలిపేశారన్నారు. పలు దఫాలుగా ఉప్పల్‌డిపో అధికారులకు సమస్యను దృష్టికి తీసుకురా వడంతో రూట్‌నెంబర్ 113ఎం ను పునరుద్ధ రించడం హర్షణీయమన్నారు. డిపో మేనేజర్ శ్రీనివాస్, డ్రైవర్ సిద్ధార్థరెడ్డి, కండక్టర్ హేమలతను కార్పొరేటర్ సత్కరించారు.

బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి


న్యూ కృష్ణానగర్ బస్తీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

కాచిగూడ: గోల్నాక డివిజన్ న్యూ కృష్ణానగర్ బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలేరు వెం కటేష్ తెలిపారు. బుధవారం న్యూ కృష్ణానగర్ బస్తీవాసులు ఎమ్మెల్యేను ఆయన నివాసం వద్ద కలిసి సమస్యలను వివరించారు. పారిశుద్ధ్య నిర్వహణ సరిగ్గా లేక ఇబ్బందులు పడుతూ.. వ్యాధుల భారిన పడుతున్నామన్నారు. సాను కూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్క రిస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం. బస్తీపె ద్దలు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న కార్పొరేటర్ లావణ్య

అంబర్‌పేట: సీఎం రిలీఫ్ ఫండ్ పథకంతో అర్హు లకు తనవంతు సహకారం అందించేందుకు చొరవ తీసుకుంటానని గోల్నాక డివిజన్ కార్పొ రేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం గోల్నాకకు చెందిన మనోహర్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కును కార్పొరేటర్ కార్యాలయం లో ఆమె అందజేశారు. ఈ సందర్భంగా కార్పొ రేటర్ మాట్లాడుతూ.. మంత్రి హరీష్‌రావు సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని స్థాని కంగా అర్హులైన వారికి అందేలా కృషి చేస్తు న్నామన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దూసరి శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

చాకలి ఐలమ్మ జయంతి అధికారికం.. హర్షణీయం


కొండూరు సత్యనారాయణ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సెప్టెంబర్ 10న, జయంతి సెప్టెంబర్ 26న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్ష నీయమని తెలంగాణ రజక సంఘాల సమితి రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ కొండూరు సత్యనారాయణ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో ఆయన మాట్లాడుతూ.. ఐలమ్మ ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం గొప్ప విషయమన్నారు. ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తిని అనతికాలంలోనే వెలుగు లోకి తెచ్చి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ముందు భాగాన నిలపడిన ఐలమ్మను ప్రభుత్వం గుర్తించడం చారిత్రాత్మకమన్నారు. తెలంగాణ ప్రజలంతా ఐలమ్మ వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని కోరారు.

పోక్సో కేసులో వ్యక్తికి మూడేళ్ల జైలు

అంబర్‌పేట: పోక్సో చట్టం కింద కేసు నమోదైన వ్యక్తికి మూడేళ్ల జైలు శిక్ష పడింది. ఈ ఘటన బుధవారం అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. గోల్నాకు చెందిన జి.నర్సింగ్‌రావు(50)పై 2018లో అంబర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. అప్పటి నుంచి విచారించిన న్యాయ స్థానం బుధవారం అతడికి మూడేళ్ల జైలుశిక్ష, రూ.8 వేల జరిమానా విధించింది. స్పెషల్ కోర్టు ఫర్ పోక్సో యాక్ట్, 12వ ఏఎంఎస్‌జే హైదరాబాద్ న్యాయమూర్తి టి.అనిత శిక్షను ఖరారు చేశారని ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు.

డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణకు కృషి


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్


ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్‌లో పురాతన డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించేందుకు జలమం డలి నుంచి ఎన్నో నిధులను మంజూరు చేయించిన ఘనత తమకే దక్కుతుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ప్రజల ఫిర్యాదు మేరకు లక్ష్మమ్మ పార్కు, రాంనగర్ గుండూలోని శతాబ్ది అపార్ట్‌మెంట్ వీధి నూతన డ్రైనేజీ లైన్ ఏర్పాటుకు జలమండలి ఎండీతో నిధులను మం జూరు చేయించామన్నారు. డివిజన్‌లోని లక్ష్మమ్మ పార్కు వద్ద రూ.19 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసే డ్రైనేజీ పైపులైన్ పనులు, రాంనగర్ గూండూ శతాబ్ది అపార్ట్‌మెంట్ వీధిలో రూ.16 లక్షలతో నూతన డ్రైనేజీ పైపులైన్ పనులను ఎమ్మెల్యే బుధ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నూతన పైపులైన్లతో దీర్ఘకాలి కంగా ఉన్న సమస్య శాశ్వతంగా పరిష్కారమవు తుందన్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల న్నారు. రాంనగర్ వరదనీటి కాలువ వల్ల ప్రజలకు సమస్యలు తలెత్తకుండా పరిష్కరిస్తామన్నారు. బీఆర్ఎస్ యువజన నాయకులు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బల్ల శ్రీనివాస్‌రెడ్డి, కె.సురేందర్, నాయకులు డి.రవియాదవ్, బొట్టు శ్రీనివాస్, జెల్ల భిక్షపతి, సయ్యద్ అస్లాం, ఎ.శ్రీని వాస్, ఖదీర్ తదితరులున్నారు.

బీజేపీ నేతల నిరసన..

అడిక్‌మెట్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చొరవతోనే జరుగు తున్నాయని బీజేపీ నేతలు చెబుతున్నారు. జలమండలి జీఎం దానకిషోర్‌కు లేఖ రాశారని దీంతో నిధులు మంజూర్యాయని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.గౌరీశంకర్ అన్నారు. తమ నాయకుడి కృషి వల్ల మంజూరైన రూ.19 లక్షలు, 16 లక్షల నిధులకు సంబంధిం చిన డ్రైనేజీ పనులకు కిషన్‌రెడ్డిని ఆహ్వానించకుం డా ఎమ్మెల్యే ప్రారంభించడాన్ని నిరసిస్తూ.. గౌరశంకర్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు నిరసన చేపట్టారు. ఈ నిధులకు సంబంధించిన పూర్తి పత్రాలు తమ వద్ద ఉన్నాయన్నారు. బీజేపీ నాయకులు జి.సూర్యనారాయణశర్మ, సుబ్రహ్మ ణ్యంబాబు, ఆర్.శేషసాయి, కౌండిన్య ప్రసాద్, జగదీష్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వార్డు కార్యాలయాలతో మరింత అభివృద్ధి

ముషీరాబాద్: పాలన వికేంద్రీకరణతో ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అందేలా సమస్యల పరిష్కారానికి జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయాలు దోహద పడతాయని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం భోలక్‌పూర్ డివిజన్ జీహెచ్ఎంసీ వార్డు కార్యాల యాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్, డివిజన్ కార్పొరే టర్ గౌసుద్దీన్, వార్డు కార్యాలయ ఇన్‌చార్జి జాకీర్ హుస్సేన్, డీఎంసీ యాదయ్యలతో కలిసి మంత్రి తలసాని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ పరిధిలో 150 డివిజ న్లలో 137 ప్రారంభించగా.. 13 వార్డు ఆఫీసులను సైతం ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ప్రభుత్వ పాలనలో ప్రజ లను భాగస్వాములు చేసేందుకు సీఎం కేసీఆర్ వార్డు కార్యాలయాల పాలన వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. బీఆర్ఎస్ యువనేత ముఠా జైసిం హ, భోలక్‌పూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, బింగి నవీన్, రామారావు, శంక ర్‌గౌడ్, శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, మహ్మద్ అలీ, జీహెచ్ఎంసీ డీఈ సన్నీ, ఏఈ సుభాష్, జలమండలి డీజీఎంలు మోహన్‌రాజ్, కార్తీక్‌రెడ్డి, ఏఈ ప్రసాద్ తదితరులున్నారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలపై సమీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న వినయ్‌కుమార్

ముషీరాబాద్: ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహి స్తామని నియోజకవర్గ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ వినయ్‌కుమార్ అన్నారు. కవాడి గూడ డివిజన్ శివాలయంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కమిటీ ఆధ్వర్యంలో పదాధికారుల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా వినయ్ కుమార్ మాట్లాడుతూ... గణేష్ నవ రాత్రులను వైభవంగా నిర్వహించేందుకు సన్నా హాలు చేస్తున్నామన్నారు. పోలీసులు ఎలాంటి ఆం క్షలు విధించకుండా సామరస్యంగా ప్రజలకు సహక రించాలని కోరారు. ఈ ఏడాది కూడా గణేష్ నిమజ్జనం ట్యాంక్‌బండ్‌లోనే నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గౌతమ్ నవరాత్రులకు కావాల్సిన ఏర్పాట్లను నిర్వహించి పండుగను శాంతియుతంగా నిర్వహించుకునేందుకు సహకరించాలన్నారు. ముఖ్య సలహాదారులు పరిమళ్ కుమార్, నియోజక వర్గ జాయింట్ కన్వీనర్ మహేందర్‌బాబు, శక్తిసింగ్, పూసరాజు, బలరాం, సత్యం తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత


వ్యర్థాలను తొలగింపజేస్తున్న కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్

కాచిగూడ: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకుని స్వచ్ఛ కాచిగూడ డివిజన్‌కు సహక రించాలని కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ సూచించారు. బుధవారం డివిజన్ పరిధిలోని చెప్పల్‌బజార్‌లో రోడ్లపై పేరుకుపోయిన మట్టి కుప్పలు, చెత్తను జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి ఆమె తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు రోడ్లపై ఇష్టానుసారంగా వ్యర్థాలను వేయొద్దని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామ న్నారు. లేదంటే నిత్యం రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. జీహెచ్ఎంసీ అధికారులు స్రవంతి, బీజేపీ నేతలు బి.బీమ్‌రాజ్, ఎస్.రవియాదవ్, ఓంప్రకాష్, ఆర్.సంతోష్ తదితరులున్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి


మంత్రి మహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సోమయ్య

కాచిగూడ: రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రిగా డా. పట్నం మహేందర్‌రెడ్డి నూతనంగా పదవీబాధ్యతలు చేపట్టిన సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధానకార్యదర్శి బసవపున్నయ్య ఆధ్వర్యంలో మంత్రికి అభినందనలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా బుధవారం జర్నలిస్టుల సమస్యలను పరి ష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ప్రధానం గా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్‌కార్డులు, అక్రిడే షన్ కార్డులు, రైల్వే రాయితీపాస్‌లు, పెన్షన్ స్కీమ్ తదితర 12 దీర్ఘకాలిక డిమాండ్లను పరిష్కరిం చాలని మంత్రిని కోరామన్నారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌కే సలీమా, కె.పాండురంగారావు, ఉదయ్‌భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ టికెట్ పద్మశాలీలకే కేటాయించాలి


రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

ముషీరాబాద్: నియోజకవర్గ ఎమ్మెల్యే సీటును పద్మశా లీలకే కేటాయించాలని అఖిల భారత పద్మశాలీ జాతీయ కార్యదర్శి బోడ్ల తిరుపతి ఆధ్వర్యంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియో జకవర్గంలో పద్మశాలీ సామాజిక వర్గం సుమారు 40 వేల పైచిలుకు ఉన్నారన్నారు. నేతాజీ స్పిన్నిం మిల్స్, డీవీఆర్ మిల్స్, వివిధ వ్యాపారాలు, బీడీ కార్మికులుగా పనిచేస్తూ.. ముషీరాబాద్‌లో పద్మశాలీలు స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారన్నారు. ప్రతి ఎన్నికల్లో తమ సామాజిక వర్గం మద్దతు ఇచ్చిన వారే గెలుస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న సంగిశెట్టి జగదీశ్వరరావుకు కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ అభ్యర్థి గా టికెట్ కేటాయించాలని కోరారు.

కిషన్‌రెడ్డి, లక్ష్మణ్‌లకు వినతి...

ఇదే ప్రతినిధుల బృందం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్‌లను కలిసి బీజేపీ టికెట్ కూడా పద్మశాలీ లకు కేటాయించాలని కోరారు. పద్మశాలీ సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్, ముషీరాబాద్ నియో జకవర్గ పద్మశాలీ సంఘం అధ్యక్షులు అతినగరం సుదేష్, మంతెన దశరథ్, సంజీవ, బోనం ఊర్మిళ, గణేష్, సోమ సతీష్, చంద్రమౌళి, బైరి మనోహర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నల్లకుంట: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఐటీ మంత్రి కేటీఆర్ సహకారంతో తాను నియోజకవర్గం లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్‌లో చేరారన్నారు. బీఆర్ఎస్ నల్ల కుంట డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం నల్లకుంట డివిజన్ రత్నానగర్‌కు చెందిన మోచీ కుల సంఘం విద్యానగర్ కమిటీ కార్యవర్గ సభ్యులు పెద్దఎత్తున ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎ స్‌లో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కండు వాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. మోచీ కులసంఘం విద్యానగర్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభుదాస్, ఉపాధ్యక్షుడు ఆర్.స్వామి, ప్రధాన కార్య దర్శి నర్సింగ్‌రావు, కోశాధికారి కైలాష్, కార్యనిర్వా హక కార్యదర్శి హీరాలాల్, కార్యవర్గ సభ్యుడు కె.రా జేష్ తదితరులున్నారు. బీఆర్ఎస్ నాయకులు గాలపల్లి శంకర్ పాల్గొన్నారు.

మాలలు అన్ని రంగాల్లో రాణించాలి

కాచిగూడ: మాలలు తమ మేధాశక్తి, అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుని అన్ని రంగాల్లో రాణించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జె.చెన్నయ్య పిలుపునిచ్చారు. బుధవారం బర్కత్‌పుర ప్రాంతానికి చెందిన మరిపల్లి శ్రీకాంత్‌ను మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీగా నియమిస్తూ.. నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ స్ఫూర్తితో మాలలు ఐకమత్యంగా ఉండి తమ హక్కులను సాధిం చుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలను పనులకు పం పకుండా ఉన్నత చదువులు చదివించాలని సూచిం చారు. మాల మహానాడు నేతలు మన్నె శ్రీధర్, బైండ్ల శ్రీనివాస్, విక్రమ్‌కుమార్, నవీన్‌కుమార్, కళ్యాణ్ తది తరులున్నారు.


నియామకపత్రాన్ని అందజేస్తున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జె.చెన్నయ్య

ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం


బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో పాలాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ కె.రవిచారి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: దేశవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ ధర రూ.200 తగ్గించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ.. రాంనగర్ డివిజన్ కార్పొ రేటర్ కె.రవిచారి ఆధ్వర్యంలో ప్రధాని నరేం ద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వంటగ్యాస్ ధరతో పాటు ఉజ్వల గ్యాస్ ధర రూ.400 తగ్గించారన్నారు. భవిష్యత్తులో ఐదు లక్షల ఉజ్వల గ్యాస్ సిలిండర్‌లను పేదలకు పంపిణీ చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రక టించడం శుభపరిణామం అన్నారు. బీజేపీ నాయకులు గడ్డం నవీన్, కె.ఉపేందర్, శ్రీను, మంగళ, బాబుగౌడ్, బాలు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌రెడ్డికి అభినందన


అభినందిస్తున్న డాక్టర్ ఎర్రం పూర్ణశాంతి గుప్తా

కాచిగూడ: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైద రాబాద్ జిల్లా చైర్మన్‌గా మామిడి భీమ్‌రెడ్డి మూడోసారి ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శ్రీసాయి శాంతి సహాయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎర్రం పూర్ణశాంతి గుప్తా ఆధ్వర్యంలో ప్రతిని ధులు బుధవారం ఆయనను కలిసి అభినం దించారు. రెడ్‌క్రాస్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సేవా విభాగంలో రాష్ట్రపతి బంగారు పతకం అందుకున్న భీమ్‌రెడ్డి అందరికీ ఆదర్శప్రాయుడని ఆమె కొనియాడారు. డాక్టర్ హరిప్రియ, శ్రీమతి సుప్రభ, వెం కటేశం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కాచిగూడ: ఓ గుర్తుతెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైన ఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ రైల్వేస్టేషన్ సమీపంలో ఫుట్ పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుడు వయస్సు దాదాపు 53 ఏళ్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి మృతదేహాన్ని తరలించారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఐక్యతను తెలిపేదే రాఖీ

ముషీరాబాద్: ప్రేమ, ఐక్యతను తెలిపేదే రాఖీ పండుగ అని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవ ర్నర్ డాక్టర్ మహేంద్రకుమార్ అన్నారు. బుధవారం డాక్టర్ ఇప్పో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవభారత లయన్స్ క్లబ్ సంయుక్తాధ్వర్యంలో ముషీరాబాద్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల నిర్వహించిన క్రీడాపోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ.. మహిళలను గౌరవించి రక్షిం చుకోవాలని సూచించారు. మనుషుల మధ్య సంబంధాన్ని గౌరవించే రోజుగా రాఖీ పం డుగను నిర్వహించుకుంటారన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన


పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్


డ్రైనేజీ పైపులైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ

చిక్కడపల్లి: శంకుస్థాపన చేసి నాలుగు నెలలు కావ స్తున్నా షాబాదా బండల పనులు పూర్తి కాలేదని వేంటనే పనులు పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులపై గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీవి నయ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం డివిజన్‌లోని సబర్మతినగర్ పనులను బీజేపీ యువ నాయకులు ఎ.వినయ్‌కుమార్, జీహెచ్ఎంసీ ఇం జనీరింగ్ విభాగం ఏ.ఈ.సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్‌లతో కలసి ఆమె పర్యవేక్షించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సుమారు రూ.12.50 లక్షలతో డివిజన్ పరిధిలో మొత్తం 5బస్తీల్లో మే 30న పనులకు శంకుస్థాపన చేసిన పనులు ఇప్పటివరకు పూర్తి కాకపోవడానికి అధికా రుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్నారు. కాంట్రాక్ట ర్లపై ఒత్తిడి తెచ్చి వెంటనే పనులు పూర్తిచేసే బాధ్యత అధికారులదేనన్నారు. ప్రతి బస్తీలో ప్రజ లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తిచేసి స్థానికులకు అందుబాటు లోకి తీసుకురావాలని ఆమె సూచించారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రత్నసాయిచంద్, ఎం.ఉమేష్, సత్తిరెడ్డి, ప్రకాష్‌యాదవ్, దొనేటీ సత్యం, అరుణ్‌కు మార్, రవీందర్‌గౌడ్, స్థానిక బస్తీవాసులు పాల్గొ న్నారు.

ముషీరాబాద్: కవాడిగూడ డివిజన్ పరిధిలోని దోమలగూడ గగన్‌మహల్‌లో చేపడుతున్న డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని కవాడిగూడ డివిజన్ కార్పొరేటర్ రచనశ్రీ జలమండలి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. జల మండలి అధికారుల నిర్లక్ష్యం వల్లే డ్రైనేజీ పనులు ఆలస్యం అవుతున్నాయని మండిపడ్డారు. నిర్ణీత గడువులోగా డ్రైనేజీ పనులను పూర్తి చేయకపోతే జలమండలి ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరిం చారు. బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటేష్, సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు మహేందర్ బాబు తదితరులున్నారు.

‘జమాయత్ ఉల్ అంసార్ సొసైటీ’ నూతన కమిటీ


నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్

ముషీరాబాద్: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాద వ్‌లు అన్నారు. బుధవారం భోలక్‌పూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ముషీరాబాద్ ఐరన్ మర్చంట్ అసోసియేషన్, ఎడ్యుకేషన్ సొసైటీ, మర్కజీ పంచ్ కమిటీ, జమా యత్ అసోసియేషన్ నూతన కమిటీ నాయకులను సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన అంజ న్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. దేశంలో ఏకైక సెక్యులర్ పార్టీ కాంగ్రెసే అని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ముషీరాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవ ర్గంలోని ఆరు డివిజన్‌లలో డివిజన్ పార్టీ కార్యాల యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మాజీ కార్పొరే టర్ వాజీద్‌హుస్సేన్, భోలక్‌పూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జహీర్‌ఉద్దీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్, నియోజకవర్గ ఏ.బీ బ్లాక్ అధ్యక్షుడు వీ.డీ.కృష్ణ, అంజియాదవ్, గ్రేటర్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, మేడి సురేష్ కుమార్, డివిజన్ ఉపాధ్యక్షుడు పరమేష్ తదిత రులు పాల్గొన్నారు.

‘దళిత బంధు’ అమలులో ప్రభుత్వం విఫలం


అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపడుతున్న కొమ్ముల సంపత్ కుమార్

ముషీరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దళితబంధు పథకం అమలు చేయ డంలో విఫలమైందని తెలంగాణ మాదిగ రిజ ర్వేషన్ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ముల సంపత్‌కుమార్ మాదిగ ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తం గా దళితబంధు పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ఆధ్వర్యంలో బుధ వారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం దళిత బంధు పథకం ప్రారం భించి రెండేళ్ల గడిచినా కేవలం నియోజకవర్గంలో 100 మంది దళితులకు ఈ పథకం అమలు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. రెండో విడత నియోజకవర్గంలో 1500 మందికి దళితబంధు పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించార న్నారు. తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సం ఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌మాదిగ, కొమ్ముల రవీందర్, రాజు, శ్రీనివాస్, కృష్ణ, రాష్ట్ర కమిటీ నేతలు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా అభివృద్ధిలో భాగస్వామ్యం


బాగ్‌లింగంపల్లిలో మాట్లాడుతున్న పద్మారావుగౌడ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: పార్టీలకు అతీతంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావుగౌడ్ అన్నారు. ఎన్నికలప్పుడే పార్టీలు, జెండాలు ఉండాలే తప్పా.. మిగతా సమయంలో ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని రాజీవ్ గాంధీనగర్ కమ్యూనిటీహాల్‌లో రాంనగర్ వార్డు కార్యాలయాన్ని పద్మరావుగౌడ్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ వార్డు కార్యాలయాల ముఖ్య ఉద్దేశం ప్రజల వద్దకే అధికారులు అందుబాటులో ఉండటమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానికంగా ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడు తూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథ కాలను అధికారులు ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కోరారు. నియోజకవర్గంలోని స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు జీహెచ్ఎంసీ సహకారంతో వార్డు కార్యాలయాన్ని ప్రారంభించి అధికారులకు కూడా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఇలాంటి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్పొరేటర్ కె.రవిచారి, బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ, ముచ్చకుర్తి ప్రభాకర్, బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు రావులపాటి మోజెస్, దామోదర్‌రెడ్డి, హౌజ్‌ఫెడ్ డైరెక్టర్ ఐలినేని కిషన్‌రావు, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య, బీజేపీ నాయకులు గడ్డం నవీన్, కె.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.